క్లుప్తంగా

భీమన్న గుడికి మరో ద్వారం



వేములవాడ: రాజన్న ఆలయ విస్తరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో భీమన్న గుడిని బాలాలయంగా మార్చుతూ అక్కడే దర్శనాలు కొనసాగించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో భీమన్న గుడికి గతంలో ఉన్న ఏకైక ద్వారంతో పాటు ఈశాన్య దిశలో ఒక ద్వారం, ఆగ్నేయ దిశలో మరో ద్వారాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఈశాన్య ద్వారం నుంచి ఎంట్రీ, ఆగ్నేయ ద్వారం నుంచి ఎగ్జిట్ నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన ద్వారం నుంచి వీఐపీల దర్శనాలు కొనసాగించనున్నారు. త్వరలోనే భీమన్న గుడిలో దర్శనాలు ప్రారంభం కానున్నాయి.

స్థానిక ఎన్నికల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి

ముస్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్టీలైన ఎరుకలకు రిజర్వేషన్లు కల్పించాలని ఏకలవ్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర సావిత్రి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యుల రిజర్వేషన్లలో ఎస్టీలకు రిజర్వేషన్లు లేకుండా చేశారన్నారు. ప్రతి గ్రామంలో ఏకలవ్య సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నా ఎస్టీ రిజర్వేషన్లు కల్పించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఎస్టీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గిరిజనుల ఉన్నచోట మాత్రమే ఎస్టీలకు రిజర్వేషన్లు ఇస్తున్నారని, ఏకలవ్య ఎరుకలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలో ఎస్సీ రిజర్వ్ ఎంపీటీసీ స్థానంలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఎర్రొల్ల శ్రీహరి రాజకీయ పార్టీలను కోరారు. ఎంపీటీసీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు మాదిగలకు అవకాశం కల్పించలేదన్నారు. ఈసారైనా మాదిగలను దృష్టిలో పెట్టుకొని అవకాశం కల్పించాలని కోరారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి



బోయినపల్లి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండలంలోని తడగొండ గ్రామస్తులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, ఏఎంసీ, ప్యాక్స్ డైరెక్టర్లు గుడి శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాయకులు ఎండీ.హుస్సేన్, కాడె భాస్కర్, మండల శ్రీనివాస్, వెంకటరమణ, కొండ లక్ష్మణ్, చేపూరి లక్ష్మణ్, ఎర్ర రవి, భూమేశ్, రఫి, రాజేశ్ తదితరులు ఉన్నారు.

వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

రుద్రంగి: స్వస్థనారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మండలకేంద్రంలోని పల్లె దవాఖానలో మండల వైద్యాధికారులు మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే వైద్యులు ప్రభాకర్, అభినయ, ఎంఎల్‌హెచ్‌పీ అర్చన, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

శ్రేష్ఠకు అభినందన

ఎల్లారెడ్డిపేట: తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదివిన విద్యార్థి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. రాచర్లగొల్లపల్లికి చెందిన పాటి శోభ- దేవయ్య దంపతుల కూతురు పాటి శ్రేష్ఠ గ్రూప్- 4లో మున్సిపల్ వార్డు అధికారిగా ఎంపికై హైదరాబాద్‌లో పనిచేస్తోంది. ప్రస్తుతం ఎమ్మె సోషలాజీ ద్వారా ఎక్సటెన్షన్ అధికారి ఐసీడీఎస్ గ్రేడ్ - 1 ఉద్యోగం సాధించింది. శ్రేష్ఠ మండలకేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, వీర్నపల్లి మోడల్ కళాశాలలో ఇంటర్, మండలకేంద్రంలోని గాయత్రి డిగ్రీ కళాశాలలో డిగ్రీ, అనంతరం హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసింది. ఐసీడీఎస్‌లో గ్రేడ్-1 ఉద్యోగం సాధించిన శ్రేష్ఠను మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్ గౌడ్ అభినందించారు.

వేములవాడ : వేములవాడ పట్టణానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు కన్నం రమేశ్, కళాప్రపూర్ణజ్యోతి కూతురు కన్నం గ్రూప్-1లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈనెల 27న హైటెక్ సిటీలోని శిల్ప కళావేదికలో సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. హరిణికి ఇద్దరు సోదరీమణులు, సోదరుడు ఉన్నారు. హర్షిణి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికకావడంతో ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.



సిరిసిల్ల టౌన్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వెళ్లిరా బతుకమ్మ .. మళ్లీ రావమ్మా

జిల్లాకేంద్రంతోపాటు పలు మండలాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరా న్నంటాయి. మహిళలు తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో పెట్టి రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీ రామ ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. పోయిరావమ్మా బతుకమ్మ అంటూ సమీప చెరువులు, కుంటల్లో బతుక మ్మలను నిమజ్జనం చేశారు. డెన్మార్క్, దుబాయ్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొన్నారు. –సాక్షి నెట్‌వర్క్





సిరిసిల్ల టౌన్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



తంగళ్లపల్లి : కస్బేకట్కూర్ చింతలపల్లెలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు





సిరిసిల్ల టౌన్ : నెత్తిన బతుకమ్మలతో మహిళలు



సిరిసిల్ల టౌన్ : పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వేములవాడ: డెన్మార్క్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు



వాయినం ఇస్తున్న మహిళ



ఇల్లంతకుంటలో..

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ముస్తాబాద్(సిరిసిల్ల): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. మంగళవారం ముస్తాబాద్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, వార్డు సభ్యుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రధాని మోదీ చేసిన అభివృద్ధిని ఇంటింటా వివరించాలని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, గోపి, సంతోష్‌రెడ్డి, సంజీవ్, సింగపూర్ సత్తయ్య, శంకర్, కాసోడి రమేశ్, శ్రీనివాస్‌రావు, రమేశ్‌రెడ్డి, పద్మ, వెంకన్న, వెంకటేశ్, జనార్దన్, మహేశ్, మహేశ్వరి, మద్దికుంట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న గోపి

వేములవాడఅర్బన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. వేములవాడ అర్బన్ మండల పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అందరం కష్టపడి పని చేసి పార్టీ అభ్యర్థులను గెలుపించుకోవాలన్నారు. మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మహేశ్, వెంకటేశ్వరరావు, శంకర్, రాజిరెడ్డి తదితరులున్నారు.

రసాభాసగా సింగిల్‌విండో సమావేశం

కోనరావుపేట: కోనరావుపేట సింగిల్‌విండో మహాసభ చైర్మన్ బండ నర్సయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది. విండో ఆవరణలో నిర్వహించిన సమావేశంలో పలు సమస్యలపై అధికారులను రైతులు నిలదీశారు. సన్న ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బోనస్ ఇవ్వలేదని కులేరు చంద్రయ్య, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగిల్ విండో నాయకుల నిర్లక్ష్యంతోనే అకాలవర్షంతో ధాన్యం తడిసి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు మాందాల బాలయ్య నాయకులను నిలదీశారు. సింగిల్ విండో జాప్యంతోనే యూరియా రైతులకు సకాలంలో అందలేదని, ఇకపై అలా జరకగకుండా చూడాలన్నారు. అనంతరం సింగిల్‌విండో చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చూస్తామని,



మాట్లాడుతున్న చైర్మన్ నర్సయ్య

సన్నం ధాన్యం డబ్బుల విషయమై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డి, డైరెక్టర్లు రమేశ్‌రెడ్డి, గొట్టె మహేశ్వరి, రమాదేవి, రంగారెడ్డి, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ దేవరాజ్, మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

ముస్తాబాద్: మండలంలోని చిప్పలపల్లిలో మంగళవారం రాత్రి బెల్ట్‌షాపుపై దాడి చేసి మద్యం పట్టుకున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తున్న నారాయణపూరం చంద్రం ఇంట్లో మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.7,520 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని చంద్రంపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

మద్యం మత్తులో మహిళ వీరంగం ?

వీర్నపల్లి: మద్యం మత్తులో ఓ మహిళ వీరంగం సృష్టించింది. మండలంలోని కంచర్ల సమీపంలో మంగళవారం కామారెడ్డికి చెందిన ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఫుల్లుగా మద్యంతాగి రోడ్డుపైకి వచ్చారు. మిగతా వారు వెళ్లిపోగా ఓ మహిళ మద్యం మత్తులో వీరంగం సృష్టించింది. సమాచారం తెలుసుకున్న ఎస్సై వేముల లక్ష్మణ్ సదరు మహిళకు కౌన్సెలింగ్ ఇచ్చి అక్కడినుంచి పంపించినట్లు సమాచారం.

విష్ణువర్ధన్‌కు సన్మానం

వేములవాడ: గ్రూప్-1 ఫలితాల్లో ఉద్యోగం సాధించిన తిప్పాపురం వాసి వంగ విష్ణువర్ధన్‌ను వేములవాడ గోపా (గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) పట్టణశాఖ, రేణుకమాత ఎల్లమ్మ గౌడ సంఘం ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులను సైతం మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోపా జిల్లా కార్యదర్శులు విక్కుర్తి లక్ష్మీనారాయణగౌడ్, కై రి లింగయ్యగౌడ్, తీగల మల్లికార్జున్‌గౌడ్, బాలుసాని తిరుపతిగౌడ్, పులి దేవయ్యగౌడ్, కరబూజ తిరుపతిగౌడ్, తీగల నాగార్జునగౌడ్‌లు పాల్గొన్నారు.

బోయినపల్లి: ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన ప్రొఫెసర్ డబ్బు సుమన్‌ను కోరెంలో మాజీ ఎమ్మెల్సీ చెన్నాడి సుధాకర్ రావు సత్కరించారు. మాజీ విద్యుత్‌శాఖ డైరెక్టర్ మదన్ మోహన్‌రావు, ప్యాక్స్ చైర్మన్ తీపిరెడ్డి కిషన్‌రెడ్డి, నాయకులు డబ్బు మమత, సృజన్ రెడ్డి, స్వామిరెడ్డి, రాధా వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, క్యాతం మల్లారెడ్డి, మ్యాకల మహేశ్, దండు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఎల్లారెడ్డిపేట: స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, ఎన్నికల నిబంధనలు పాటించాలని మండల పంచాయతీ అధికారి జోగం రాజు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఎలాంటి పోస్టులు పెట్టినా చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు ముగిసేవరకు మాజీ ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కోరారు.

ఫ్లెక్సీలు తొలగింపు



ముస్తాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నిక కోడ్ అమల్లోకి రావడంతో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. అలాగే వివిధ పార్టీల ఫ్లెక్సీలను పంచాయతీ ఉద్యోగులు తొలగిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించవద్దని ఎంపీడీవో లచ్చాలు కోరారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో శిలాఫలకాలను సిబ్బందితో మూసివేయించారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో, కూడళ్లలో పార్టీలకు సంబంధించిన బోర్డులు, ఫ్లెక్సీలు తొలగించాలని కార్యదర్శులకు ఆదేశించినట్లు తెలిపారు.

ఇల్లంతకుంట: మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజకీయ పార్టీల వాల్ రైటింగ్ తొలగిస్తున్నారు. రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగిస్తూ, శిలాఫలకాలపై పేపర్లు అంటిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో చర్యలు చేపడుతున్నట్లు ఇల్లంతకుంట కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.

రాజన్నను దర్శించుకున్న యాదాద్రి జిల్లా కలెక్టర్



వేములవాడ : వేములవాడ రాజన్నను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతరావు మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించారు. అనంతం వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఈవో రమాదేవి స్వామి వారి ప్రసాదాలు అందించారు.

గల్ఫ్ కార్మికుల సమస్యలపై పోరాటం

ఎల్లారెడ్డిపేట: గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన కార్మికుల సమస్యలపై ఇండియన్ పీపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని ఫోరం (యూఏఈ) రాష్ట్ర అధ్యక్షుడు కుంబాల మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పదిరలో మహేందర్‌రెడ్డిని బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహేందర్‌రెడ్డి దుబాయిలో ఉంటూ కార్మికుల పక్షాన అక్కడి ప్రభుత్వంతో కొట్లాడి అనేక సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. పీపుల్స్ ఫోరం ఆధ్వర్యంలో దుబాయిలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.



మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, నాయకులు సల్ల సత్యంరెడ్డి, ఎలుసాని పర్శరాములు, కమ్మరి ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరుచేయండి

బోయినపల్లి: కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరుశురామ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోయినపల్లి, విలాసాగర్, కొదురుపాక హైస్కూళ్లలో అదనపు తరగతి గదులు, ప్రహరీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, గుడి రవీందర్ రెడ్డి, క్యాతం తిరుపతి రెడ్డి, జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, కొండం



శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్, బోగోజి గంగాధర్ చారి, మిరియాల శరత్ చంద్రారెడ్డి, సారంపల్లి రాజు, అమిరిశెట్టి గంగయ్య, జనగాం లక్ష్మణ్, కిరణ్, గడ్డమీది నరేశ్, రమేశ్, ధర్మేంద్ర, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరిగేలా చూడాలి

వేములవాడరూరల్: రానున్న రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరిగేలా చూడాలని అసిస్టెంట్ రిజిస్ట్రార్, వేములవాడ ప్యాక్స్ సొసైటీ ఇన్‌చార్జి రాజేంద్రప్రసాద్ అన్నారు. వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం అసిస్టెంట్ రిజిస్ట్రార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు సమావేశంలో సొసైటీ



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

సీఈవో లక్ష్మణ్, గ్రామాల రైతులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/బోయిపల్లి/ఇల్లంతకుంట/రుద్రంగి/ఎల్లారెడ్డిపేట మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గామాత మండపాల్లో నిర్వాహకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. నారాయణపూర్‌లోని నవదుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నర్సింహరెడ్డి, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. గంభీరావుపేట మండలకేంద్రంలో మార్గదర్శి యూ త్, మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపాల్లో చండీయాగం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఇల్లంతకుంట మండలకేంద్రంలో హిందూ వాహిని సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద పూజలు నిర్వహించారు. కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహి ళలు యువకులు దేవి మాల ధారణ స్వాములు పురోహితుడు పాల్గొన్నారు. రుద్రంగిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దుర్గామాతకు పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోయినపల్లిలో రామాలయ దుర్గామాత మండపంలో పూజలు చేశారు.



గంభీరావుపేట: చండీయాగంలో భక్తులు



రుద్రంగి : దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు



ఎల్లారెడ్డిపేట : నారాయణపూర్‌లో ..



ఇల్లంతకుంటలో..

ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామ శివారులోని మూలవాగు నుంచి ఇసుకను తరలించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు హద్దులు ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి ఇసుక తరలించకుండా కాలనీవాసులకు సమీపంలోనే ఇసుకను తరలించడంతో ఇసుక ట్రాక్టర్లు తమ కాలనీనుంచి వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతాయని కాలనీవాసులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు,



పోలీసులు అక్కడికి చేరుకొని కాలనీ నుంచి ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా చర్యలు తీసుకుంటామని, ఇరిగేషన్ శాఖ గుర్తించిన ప్రాంతంలోనే ఇసుకను తీసుకునేందుకు ట్రాక్టర్ యజమానులతో మాట్లాడతామని హామీ ఇచ్చారు.

వ్యక్తి అదృశ్యం

చందుర్తి: బతుకమ్మ ఆట చూసి వస్తానని ఇంట్లో చెప్పిన కొడుకు 24 గంటలు గడిచిన తిరిగి ఇంటికి రాక పోవడంతో ఓ తల్లి చందుర్తి పోలీసులకు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేసింది. ఎస్సై జిల్లెల రమేశ్ కథనం ప్రకారం..జోగాపూర్‌కు చెందిన మట్టేల తిరుపతి అనే యువకుడు 29వ తేదీ సోమవారం రాత్రి బతుకమ్మ ఆటను చూసి వస్తానని వెళ్లి ఇంటికి రాలేదు. మంగళవారం గ్రామంలో, బంధువుల ఇళ్లల్లో వెతికినా రాలేదని తెలి పారు. తిరుపతి తల్లి భాగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మండల వ్యసాయాధికారిగా సంతోష్‌కుమార్

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిగా విధులు నిర్వహిస్తున్న కోట సంతోష్ కుమార్ మండల వ్యవసాయ అధికారిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆయనకు పదోన్నతి పత్రం అందజేశారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల వ్యవసాయ అధికారిగా ఆయనకు పోస్టింగ్ రాగా మంగళవారం బద్దెనపల్లి క్లస్టర్ నుంచి రిలీవ్ అయ్యారు.

యువకుడు ఆత్మాహత్యాయత్నం

వీర్నపల్లి: మండలంలోని జవహర్‌లాల్ నాయక్ తండా పంచాయతీ పరిధి బంగి తండా చెందిన ఓ యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి యత్నించాడు. చికిత్స నిమిత్తం 108లో ఎల్లారెడ్డిపేట మండలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.